www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

## జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 316 | Rangareddy | Editor : Yela Purushothom | 3,Tuesday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## బాధితుడికి ఆపదలో అండగా నిలిచిన హైకోర్టు అడ్వకేట్ సరోజ్ రెడ్డి

- బాధితుడు గోపాల్ కు మెరుకైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచన
- సరోజ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు



ఫిబ్రవరి 2,(నగరనిజం ప్రతినిధి) : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకి చెందిన మూస గోపాల్ పక్షవాతానికి గురై బాధపడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని యంఐసియు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్నహైకోర్టు అడ్వకేట్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సరోజ్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించి,పది వెల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆపదలో అండగా నిలిచిన సరోజ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి : ఏసీపీ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) : అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పెత్తుల్ల గ్రామానికి చెందిన చిలుకల సత్తయ్య కుమార్తె లిఖిత ఇబ్రహీంపట్నంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో విద్యను అభ్యసిస్తుంది. ఈ సందర్భంగా ఆ అమ్మాయి క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర నెట్ బాల్ నేషనల్ టోర్నమెంట్ కు ఎంపికయ్యింది. ఇటీవల రాష్ట్ర నెట్ బాల్ జట్టుతో కలిసి లిఖిత క్రీడలో పాల్గొన్నారు. ఈ మేరకు సోమవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఆ అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఏసీపీ రాజు మాట్లాడుతూ... బాగా చదువుతూ క్రీడల్లో రాణించడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా రాణించడానికి సులువుగా ఉంటుందన్నారు. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అన్ని రంగాల్లో అమ్మాయిలు పురుషులతో సమానంగా రాణించాలన్నారు. అమ్మాయిలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రూద్రాణి మాట్లాడుతూ.. అమ్మాయిలు చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. అమ్మాయిలు భయపడకుండా అడుగు ముందుకేసి అన్ని రంగాల్లో తమకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకోవాలని తెలిపారు. అనంతరం అమ్మాయి లిఖితను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయ బృందం భ్రమరాంభ, రాజశేఖర్, లింగం, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి
## కప్పపహాడ్ సర్పంచ్ బింగి గీత రాములయ్య




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) : గెలుపు,ఓటములు సమానంగా స్వీకరించాలని సర్పంచ్ బింగి గీత రాములయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కేపీఎల్ – 5 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం విజయవంతంగా ముగిసింది. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు, మనీ ప్రైజ్ ను అందజేశారు. అనంతరం సర్పంచ్ గీత మాట్లాడుతూ... యువత క్రీడా రంగాలల్లో రాణించాలన్నారు. ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని కోరారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు రమేష్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుతల జలంధర్ గౌడ్, ఆశీర్వాధం, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్కను దర్శించుకున్న సుష్మా మహేందర్ రెడ్డి



- మేడారం జాతరలో మొక్కులు చెల్లించుకున్న సుష్మా మహేందర్ రెడ్డి
- సమ్మక్క సారక్క జాతరకు వెళ్లిన శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకురాలు సుష్మా మహేందర్ రెడ్డి సమ్మక్క సారక్క ను దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి మేడారం వెళ్లిన సుష్మ మహేందర్ రెడ్డి.... సమ్మక్క సారక్క గద్దెలను దర్శించుకున్నారు. ఈ మేరకు సిరి స్వచ్ఛంద సంస్థ నాయకురాలు రమాదేవితో కలిసి సమ్మక్క సారక్కను దర్శించుకున్న సుష్మా మహేందర్ రెడ్డి... అమ్మవారికి నిలువెత్తు బెల్లం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. తెలంగాణ గిరిజన వనదేవతలుగా పేర్కొన్న బడే సమ్మక్క సారక్క గద్దెల ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం ఆనందంగా ఉందని సుష్మా మహేందర్ రెడ్డి ప్రకటించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

## రఘునాథపాలెం మండలం.పాస్టర్స్ గ్రేస్ ఫెలోషిఫ్ మండలం అధ్యక్షులు టి. జోసఫ్ నాయక్ నూతన కమిటీ

- ఫౌండర్ పాస్టర్ నల్లగట్ల లాజరస్ అధ్యక్షతన



ఖమ్మం:( నగర నిజం బ్యూరో) జనవరి 20,ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం (లోకల్ గైడ్) నూతన కమిటీ రఘునాథపాలెం మండలం లో గ్రేస్ పెలోషిఫ్ పువ్వాడ గ్రామ పంచాయతీ నందు ఏకగ్రీవంగా ఫౌండర్ పాస్టర్ లాజరస్ నల్లగట్లు అధ్యక్షతననిర్వహించడం..జరిగింది..ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ గా టి.జోసఫ్ కార్యదర్శి గా ఎస్. త్యాగరాజు.. కోశాధికారి ఎస్. సుధీర్ పాల్ ని నియమించటం జరిగింది..ఈ కార్యక్రమం లో పాస్టర్. టి. సత్యపాల్.టి.ఆనంద్ పాల్.ఎ.ఏసుపాదం.. సమూయేలు.అబ్రహం.రౌండ్ టేబుల్ సమావేశం నందు..పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో పువ్వాడ నగర్ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ షేక్ సిద్ధిక్



ఖమ్మం :(నగర నిజం బ్యూరో) జనవరి 2:రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామ పంచాయితీ లో పువ్వాడ నగర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాల పర్మినెంట్ బిల్లింగ్ ఏర్పాటు మరియు గ్రామం లో ఆశా వర్కర్ నియమించించుట గురించి నేడు గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ని కలిసి వినతి పత్రం అందచేసి సమస్య ను వివరించిన గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ గ్రామం ప్రభుత్వ పాఠశాల పర్మినెంట్ బిల్డింగ్ అవసరం అని మండల ప్రాధమిక పాఠశాల గా ఉన్న స్కూల్ ను 7 వ తరగతి వరకు స్కూల్ అప్గ్రేడ్ చెయ్యాలని కోరారు మరియు గ్రామం లో ఆశ వర్కర్ ను కేటాయించాలని తెలిపారు.సందించిన కలెక్టర్ పాఠశాల సమస్య ను జిల్లా విద్యాశాఖ అధికారి కి బదిలీ చేసారు.ఈ కార్యక్రమం కర్నె రాములు, జనార్దన్, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పలుగు పోచమ్మ ఆలయ దర్శనం



కుత్బుల్లాపూర్, 2 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):శ్రీ పలుగు పోచమ్మ అమ్మవారి ఆలయంలో భక్తి పరవశంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్, కేవీ రావు, సుబ్బు చౌదరి, వంశీ, రాధా కృష్ణ, రత్నాచారి, రమేష్, ప్రణీత్, నాగసాయి, ప్రవీణ్, రాజేష్, బొబ్బ సాయి, వినోద్, సాయి నిఖిల్, వినయ్, శివ, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు ప్రధాన అర్చకులు యలమంచి ఉదయ్ కిరణ్ మరియు ఇతర భక్తులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అమ్మవారి దివ్య ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భం భక్తి, ఐక్యతా స్ఫూర్తిని మరింతగా బలపరిచిందని, సమాజ సేవ పట్ల ఆత్మీయతను కలిగించిందని పాల్గొన్న భక్తులు తెలిపారు.

## 'పట్నం' పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీసీపీ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను డీసీపీ నారాయణ రెడ్డి సందర్శించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడలోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. పోలింగ్ సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. డీసీపీ వెంట ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

## "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు



ఖమ్మం:(నగర నిజం బ్యూరో )జనవరి 2,ఏదులాపురం :పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

### గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్ మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు. జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# ఉమెన్ సివిల్ రైట్స్ అనే పేరుతో మహిళల లైంగిక దోపిడి.. మహిళల అక్రమ రవాణా

• పౌర హక్కుల ప్రజా సంఘం(పీయూసీఎల్) ఆధ్యక్షురాలు జయవింధ్యాల



హైదరాబాద్ ఫిబ్రవరి 2 (నగరనిజం న్యూస్ );హైదరాబాద్ ఉమెన్ సివిల్ రైట్స్ అనే స్వచ్ఛంద సంస్థ ను నడిపిస్తూ మహిళల లైంగిక, దోపిడి. మహిళల అక్రమ రవాణ లాంటి అనైతిక కార్యాక్రమాలు పాల్పడుతూన్న పాతబస్తి బాబానగర్ చెందిన నిలోఫరోబేగంతో తమకు ప్రాణాహాని ఉందని భాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హైదరూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల ప్రజా సంఘం(పీయూసీఎల్) ఆధ్యక్షురాలు జయవింధ్యాల భాధితులు మహ్మద్ అమీర్ షరీఫ్, అబ్దులు వాసీమ్, ఆఫ్రష్ ఉన్నీసా, మహ్మద్ ఇబ్రహీంలతో కలిసి ఆమె మాట్లాడారు. ఉమెన్ సివిల్ రైట్స్ పేరిట సంఘం నడుపుతూ యువతులకు ఆశ చూపిస్తూ అరబ్ దేశాలతో పాటు ముంబాయ్, పూణే నగరాలకు తరలించి వ్యభాచార రాకేట్ నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం సదరు సంస్థ బండ్లగూడ తదితర ప్రాంతాలలో మహిళ సేవా పేరిట ఆమాయక మహిళలను మోసం చేస్తూ రహాస్యంగ చట్టవిరుద్ధ కార్యకాలపాలకు పాల్పడుతుందని తెలిపారు. అయితే ఈ విషయంపై పోలీసులతకు సమాచారం ఉన్న వారు చూసిచుడనట్లు వ్యవహారిస్తు నిలోఫర్ బేగంకు వత్తాస్తు పలుకుతున్నారని తెలిపారు. ఆమె రహాస్యలు తెలిసిన భాదితులను హాత్య చేసేందుకు ఆమె కుమారులు, అనుచారులతో కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమను హత్య చేసేందుకు రెక్కి చేస్తూ భాదితులను భయభ్రాంతులకు గురుచేస్తున్నరని తెలిపారు. ఈ విషయంపై స్థానిక కంచన్బాగ్ పోలీసులకు, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పాపన పోవడంలేదని వాపోయ్యారు. మహిళ సేవ ముసుగులో పాతబస్తీలో విస్తరిస్తున్న ఉమెన్ ట్రాఫికింగ్పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అలగే ఉమెన్ ట్రాసోర్బర్సు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నాలుగురు బాధితులకు ప్రాణాహాని ఉందని వారికి రక్షణ కల్పించాలని కోరారు. స్థానిక పోలీసు వ్యవస్థ దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపధ్యంలో ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఇక్బాలాఖాన్, హైమాద్, బాలకిషన్రావు, మహ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన లోక్ సత్తా




హైదరాబాద్ ఫిబ్రవరి 2 (నగరనిజం న్యూస్ );ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ఉచితాల ప్రస్తావన లేకుండా ఆడంబరాలకు పోకుండా అభివృద్ధి పథం వైపు దృష్టి సారించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2026–27వార్షిక జాతీయ బడ్జెట్ ప్రశంస నీయంగా ఉందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు హర్షం వ్యక్తం చేశారు. అమెరికా ఆర్థిక విధానాలతో కూదేలవు తున్న దేశాలు ఒకవైపు రష్యా – ఉక్రెయిన్ ఇతర యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో కూడా దేశం 7% వృద్ధిని నమోదు చేయడం, జాతీయ స్థాయిలో వస్తోన్న ఆదాయంలో రాష్ట్రాలకు గతం 41% నుండి 54% పెంచడం, స్థానిక ప్రభుత్వాలకు గతం కంటే 20% నిధులు అదనంగా పెంచడం, జాతీయ ఆదాయంలో అప్పుల శాతం 5% వరకు తగ్గించడం, పెట్టుబడుల కింద 12.2 లక్షల కోట్లకు పెంచడం, మౌలిక సదుపాయల కల్పనకు 14లక్షల కోట్లకు పైగా కేటాయించడం, ప్రతీ జిల్లాలో బాలికలకు హాస్టల్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. విద్యా, ఆరోగ్య, ఉపాధి రంగాలకు అదనంగా నిధుల కేటాయించక పోవడం బాధగాకరంగా ఉందని ఆయన అన్నారు.

# జనగణలో కులగణన చేర్చకపోతే ఢిల్లీ గద్దె దించుతాం



హైదరాబాద్ ఫిబ్రవరి 2 (నగరనిజం న్యూస్ );దేశవ్యాప్తంగా కులగనన చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పితే దేశ వ్యాప్తంగా అగ్గి రాజేస్థామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ చేర్చాలి దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన పై ప్రస్తుత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల లో ప్రత్యేక చర్చ పెట్టాలి బీసీ కులగన చేయకపోతే 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రస్తావనలే కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను చించి నిరసన తెలిపారు.

# 13వ వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

• 13వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రాము జాదవ్..



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 2:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని 13వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రాము జాదవ్ వార్డ్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డులో గడప గడపకు వెళ్లి ఓటర్లకు తమ ఓటును చెయ్యి గుర్తుకు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా 13వ వార్డ్ లో ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వార్డ్ ప్రజలు చేతి గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్దించారు. వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రాము జాదవ్ పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని, ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, పవన్ రెడ్డి, రామలింగం నీరటి, హమీద్, మాకసూద్, రత్నం, బీమప్ప, గురురాజ్ జోషి, రాములు,ఘని భాయ్, ఫరూక్, అస్లాం, ముదస్సిర్‌తదితర నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

• 23వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 2:వార్డు అభివృద్ధి భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ ) పార్టీతోనే సాధ్యం అని వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధి 23వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగాకారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గతంలో కూడా తాను వార్డు నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించి వార్డు అభివృద్ధికి కృషి చేశానని స్పష్టం చేశారు.వార్డుప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.తనకు మరోసారి అవకాశం కల్పించాలని ఓటర్లకు వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ విన్నవించారు.

# మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవశీ ఖాళీ స్థలాన్ని రక్షించండి

• ఎస్సీ జాతీయ కమిషనర్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు వినతి పత్రం అందచేసిన

• బిఆర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి -జేఏసీ ఉమ్మడి జిల్లా కమిటీ -అంబేద్కర్ జాతర కమిటీ



మహబూబ్ నగర్ జిల్లా : నగర నిజం ఫిబ్రవరి 2(ప్రతినిధి ఎర్రమ్మను బాలరాజు) జిల్లా కేంద్రంలోని బి ఆర్ అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలోని గత ఆరు నెలల నుండి ఉర్దూ ఘర్ నిర్మాణం చేపట్ట వద్దని దళిత ముస్లింల మధ్య విభేదాలు సృష్టించకుండా సమన్వయంగా పరిష్కరించాలని ప్రభుత్వా ఉన్నంత అధికారులకు మరియు ఎమ్మెల్యేకు మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి మొరపెట్టుకున్న స్పందించకుండా ఫలితం లేకపోవడం అంబేద్కర్ రాజ్యాంగం సృష్టికర్తకె ఇచ్చిన స్థలాన్ని రక్షణ లేకుండా మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే దళిత బహుజనలకు ఉపయోగపడే ప్రభుత్వం స్థలాలపై కక్ష పూర్వగా వ్యవరిస్తున్నారని సోమవారం నాడు ఎస్సీ కమిషనర్ జాతీయ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు హైదరాబాదులో మర్యాదపూర్వ కలిసి ఈ సమస్యపై పూర్తిగా వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది ఎస్సీ జాతీయ కమిషనర్ సభ్యులు వెంటనే స్పందించి మత ఘర్షణలకు తావు లేకుండా జిల్లా ఉన్నంత అధికారులకు వివరణ కొరకు నోటీసులు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ వినతి పత్రంలో పాల్గొన్నవారు దళిత సంఘాలు –జేఏసీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కంచి మేని , లక్ష్మణ్, జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు రాయ కంటి రాందాస్, యాంకి రమేష్, రాజా గాని అశోక్, తదితరులు ఉన్నారు.

# తూప్రాన్ డివిజన్‌లో బాల కార్మికత్వం పై ఉక్కుపాదం



• బాల కార్మికుల నియామకంపై కఠిన చర్యలు --- ఆర్‌డిఓ జయ చంద్రా రెడ్డి

• ఆపరేషన్ స్మైల్ అమలుపై ఆర్‌డిఓ సమీక్షా సమావేశం

• పరిశ్రమల్లో బాల కార్మికులు ఉంటే కఠిన చర్యలు తప్పవు

• బాలల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యత --- ఆర్‌డిఓ

మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్, ఫిబ్రవరి 2:తూప్రాన్ డివిజన్ పరిధిలోని పరిశ్రమలు, వర్క్‌షాపులు మరియు ఇతర సంస్థల్లో బాల కార్మికుల నియామకాన్ని అరికట్టేందుకు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని ఆర్‌డిఓ జయ చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో "ఆపరేషన్ స్మైల్" కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు , గ్రామ పాలన అధికారులు సంబంధిత రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.పరిశ్రమల్లో బాల కార్మికులను గుర్తించడం, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించడం, గుర్తించిన కేసులపై వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.బాల కార్మికత్వం నిర్మూలన ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని ఆర్‌డిఓ తెలిపారు. తమ పరిధిలోని పరిశ్రమలను నిరంతరం పర్యవేక్షిస్తూ, బాల కార్మికులు కనిపిస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించే యజమానులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా, భవిష్యత్తులో విద్యార్థులకు అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు మరియు ప్రభుత్వ పథకాలలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు --- రెసిడెన్స్, ఆదాయ, కుల మరియు జనన ధృవీకరణ పత్రాల జారీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉూాలను ఆదేశించారు."ఆపరేషన్ స్మైల్"ను సమర్థవంతంగా అమలు చేసి బాలల హక్కులను రక్షించడం ప్రతి అధికారుల బాధ్యత అని ఆర్‌డిఓ జయ చంద్రా రెడ్డి స్పష్టం చేశారు.

# ఏఐసిసి సెక్రెటరీ విశ్వనాధ్ పెరుమాళ్‌ని స్వాగతం పలికి సన్మంచిన వనపర్తి జిల్లా : ఎన్ఎస్‌యు ఐ- బృందం





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 2 వనపర్తి పట్టణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు వనపర్తి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ఎన్నికల పరిశీలకులు ఏ ఐ సి సి సెక్రెటరీ విశ్వనాధ్ పెరుమాళ్ ని వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి.శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రి వాకిటి హరి, వనపర్తి ఎమ్మెల్యే తూడి.మేఘారెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు జి.మధు సుధన్ రెడ్డి వనపర్తి డి సి సి అధ్యక్షులు కె.శివసేన రెడ్డి వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ నాయకులు బి. శ్రీకాంత్ , శివ , రాజు , నరేష్ , సంజు , అబ్రార్ , మాథన్ తదితరులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలకు జీవం పోస్తున్న ధర్పల్లి బీసీల ద్రోహిగా ఆరోపణలు

• రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



ఎల్బీనగర్, ఫిబ్రవరి 2 (నగర నిజం) :శవ రాజకీయాలకు జీవం పోస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్న వ్యక్తిగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డిపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. పాలమూరు నుంచి వలస వచ్చిన ధర్పల్లి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అవిభాజ్య కర్మన్ ఘాట్ డివిజన్ నుంచి లింగోజిగూడ డివిజన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. లింగోజిగూడ డివిజన్‌కు జరిగిన కార్పొరేటర్ ఎన్నికల్లో మాజీ కౌన్సిలర్ దివంగత ఆకుల రమేష్ గౌడ్ కార్పొరేటర్‌గా ఎన్నికైనప్పటికీ ప్రమాణ స్వీకారం చేయకముందే కరోనా సమయంలో ఆరోగ్యం సహకరించక అకాల మరణం చెందినట్టు గుర్తు చేశారు. ఆయన మరణంతో డివిజన్ ఖాళీ అయిందన్నారు.దివంగత ఆకుల రమేష్ గౌడ్ దశదినకర్మ రోజున ఉప ఎన్నిక వస్తే కుటుంబ సభ్యుల్లో ఒకరికి అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకుందామని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి చెప్పాడని తెలిపారు. తానే మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చిన ధర్పల్లి మాట మార్చి అవకాశాన్ని వదులుకోనని వక్రబుద్ధితో వ్యవహరించాడని ఆరోపించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కుమ్మక్కై అభ్యర్థిని పెట్టొద్దని కోరుతూ ఉప ఎన్నికల్లో తనకు సహకరించాలంటూ వేడుకున్నాడని తెలిపారు.సుధీర్ రెడ్డి కేటీఆర్‌తో మాట్లాడి లింగోజిగూడ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టకుండా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డికి బయటనుంచి మద్దతు ఇచ్చారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు. దివంగత ఆకుల రమేష్ గౌడ్ కుమారుడు ఆకుల అఖిల్ గౌడ్ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవడంతో ఓర్వలేక ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సుధీర్ రెడ్డితో చేతులు కలిపి అఖిల్ గౌడ్‌ను ఓడించాడని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి ఏకైక కార్పొరేటర్‌గా డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసీ నాయకుడు మధు యాష్కిగౌడ్‌ను కూడా ఓడించేందుకు లోపల నుంచే పనిచేశాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ విశ్వసిస్తోందన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీసీ నాయకత్వం బలపడుతుంటే ధర్పల్లికి సహించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు. బైరామల్ గూడ ఫ్లైఓవర్‌కు దివంగత ఆకుల రమేష్ గౌడ్ పేరు పెడితే బీసీలు రాజకీయంగా ఏకమవుతారనే భయంతో దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టాలని జిహెచ్ఎంసీలో లేఖ పెట్టాడని దుయ్యబట్టారు. పార్టీలు వేరు అయినా కుల ఆస్తిత్వం కాపాడాల్సిన సమయంలో ఇంత దిగజారుడుతనమా అంటూ ప్రశ్నించారు. ఇదే నీ రాజకీయ జీవిత సమాధికి పరాకాష్ట అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# సీఎం కప్ క్రీడల్లో

## బిఎమ్ కాన్సెప్ట్ స్కూలు విద్యార్థుల ప్రతిభ



హయత్ నగర్, 02, ఫిబ్రవరి (నగర నిజం) :హయత్ నగర్ లోని వరల్డ్ డీడ్ స్కూల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ బిఎమ్ కాన్సెప్ట్ స్కూలు విద్యార్థులు ఖోఖో ఖోఖో విభాగంలో రన్నర్స్‌గా గెలుపొందారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో విద్యార్థులు చురుకుదనం, సమన్వయం, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ కఠిన సాధన, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని తెలిపారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత స్థాయిలో ప్రతిభ చూపిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, ఎంఈఓ శ్రీనివాసులు, చైర్మన్ బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ జ్యోతి, ఫిజికల్ మాస్టర్ శంకర్, విద్యార్థినీ విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE